RNI No - APTEL/2022/81596

జనోదయ

కరీంనగర్ సోమవారం 26.05.2026 సంపుటి : 03 సంచిక : 167 పేజీలు : 08 వెల : రూ.5

Karimnagar Tuesday 26.05.2026 Volume: 03 Issue 167 Pages 08 Cost 5/

తెలుగు దినపత్రిక

మెరుగైన పాత్రికేయం కోసం..జర్నలిస్టుల హక్కుల సాధనకు
బలమైన గొంతుకగా ఉన్న సీనియర్ జర్నలిస్ట్
మానసాని కృష్ణా రెడ్డి జాతీయ అధ్యక్షులుగా ఉన్న
జర్నలిస్టుల సంక్షేమ సంఘం (జెఎస్ఎస్)లో నేడే సభ్యులుగా చేరండి..చేర్పించండి
వాట్సాప్ చేయండి:8074124190
జర్నలిస్ట్స్ సంక్షేమ సంఘం Regd.No. 914/2015
JSS Journalists Sankshema Sangam
JOURNALISTS SANKSHEMA SANGAM
TELANGANA ANDHRAPRADESH TRADE UNION
మానసాని కృష్ణా రెడ్డి , జెఎస్ఎస్ జాతీయ అధ్యక్షులు ,9618616110

వర్కింగ్ జర్నలిస్టులందరికీ అక్రిడేషన్ కార్డులు ఇవ్వాలి

ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకువెళ్తున్న నిజమైన వర్కింగ్ జర్నలిస్టులకు న్యాయం చేస్తూ ప్రభుత్వం తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలి.

- అనర్హులను పరిగణలోకి తీసుకోవద్దు
  - జె ఎస్ ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రాజశేఖర్
- ఫీల్డ్ మీద పనిచేయని నకిలీ జర్నలిస్టులను తొలగించాలి
  - పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు వెన్నంపల్లి శ్రీనివాస్
- ప్రజావాణిలో వినతిపత్రం అందజేత

3లో..

పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని వర్కింగ్ జర్నలిస్టులకు తీవ్రమైన అన్యాయం జరుగుతుందని జర్నలిస్ట్స్ సంక్షేమ సంఘం (జెఎస్ఎస్) రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బందుల రాజశేఖర్ జిల్లా అధ్యక్షులు వెన్నంపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో సోమవారం ప్ర జావాణిలో అదనపు కలెక్టర్ అరుణశ్రీ కి ఇచ్చిన వినతి పత్రం లో పేర్కొన్నారు. ఈ సందర్భంగా రాజశేఖర్, శ్రీనివాస్ లు మాట్లాడారు. ఎక్కడాలేని విధంగా పెద్దపల్లి జిల్లాలో అనర్హులు అక్రిడేషన్లు అందుకుంటున్నారని, జిల్లాలో ప్రభుత్వ రేషన్ షాప్ డీలర్లు,వ్యాపారస్తులు అక్రిడియేషన్స్ ను 30 వేల నుండి 40 వేల వరకు కొనుగోలు చేస్తున్నారని, నిజమైన జర్నలిస్టుల కు అన్యాయం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

టెమాసెక్ పాలిటెక్నిక్‌లో తెలంగాణ విద్యార్థులకు అవకాశాలు

ఇంటర్న్‌షిప్, ఉన్నత విద్యపై సింగపూర్‌లో చర్చలు

జనోదయ : వరంగల్ ప్రతినిధి

ప్రముఖ ప్రభుత్వ విద్యాసంస్థ టెమాసెక్ పాలిటెక్నిక్‌ను వరంగల్ పాలిటెక్నిక్ పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షుడు ఇ.వి. శ్రీనివాస్ రావు నేతృత్వంలోని బృందం 25-5-2026న సందర్శించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రతినిధులతో ఇ.వి. శ్రీనివాస్ రావు, మెదక్ పాలిటెక్నిక్ పూర్వ విద్యార్థిని ఎం. కిరణ్మయి, సింగపూర్‌లో స్థిరపడిన పరకాల వాసి స్వర్గం శ్రీనివాస్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. తెలంగాణలో డిప్లొమా విద్యార్థులకు సింగపూర్‌లో ఇంటర్న్‌షిప్ అవకాశాలు, ఉన్నత విద్య, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలపై విస్తృతంగా చర్చించారు. ప్రత్యేకంగా ఆర్థికంగా వెనుకబడిన, గ్రామీణ ప్రాంతాల పేద విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయి సాంకేతిక విద్య, పరిశ్రమల అనుభవం, ప్రాక్టికల్ ట్రైనింగ్ అందించే అవకాశాలపై కళాశాల ప్రతినిధులు సానుకూలంగా స్పందించారు. ఇంజినీరింగ్, ఐటీ, డిజైన్, అప్లైడ్ సైన్సెస్, ఏవియేషన్ వంటి విభాగాల్లో విద్యార్థులకు భవిష్యత్తులో మరిన్ని అవకాశాలు కల్పించేందుకు పరస్పర అవగాహనతో ముందుకు సాగాలని నిర్ణయించారు. ఈ అంశాలను వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ద్వారా ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి, తెలంగాణ విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయి శిక్షణ, ఇంటర్న్‌షిప్‌లు విస్తృతంగా అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. సింగపూర్ విద్యా విధానం, క్రమశిక్షణ, పరిశ్రమలతో అనుసంధానమైన శిక్షణా విధానం ఆదర్శప్రాయంగా ఉందని, తెలంగాణ విద్యార్థులు ప్రపంచ స్థాయి అవకాశాలను అందిపుచ్చుకునే దిశగా ఇది ముఖ్యమైన అడుగని అధ్యక్షుడు ఇ.వి. శ్రీనివాస్ రావు తెలిపారు.

జాతీయ రహదారిపై రైతుల ధర్నా

జనోదయ : ఆర్ సి చెన్నూర్

భీమారం మండల కేంద్రంలో సోమవారం రోజున రైతులు జాతీయ రహదారి 63 పై వరి ధాన్యం కొనుగోలులో జరుగుతున్న జాప్యంపై ధర్నా నిర్వహించారు, రైతులకు మద్దతుగా భారత రాష్ట్ర సమితి నాయకులు పాల్గొన్నారు, రైతులు మాట్లాడుతూ మరికొద్ది రోజుల్లో వర్షాలు ప్రారంభమయ్యే అవకాశం ఉందని, కాంటావేసి రోజుల తరబడి దాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే ఉంటుందని, సాధారణ రైతుల విషయంలో ఒక తీరు, మరికొందరి విషయంలో ఒక తీరిగా చూస్తున్నారని కాబట్టి వెంటనే ధాన్యాన్ని తరలించాలని రైతులు డిమాండ్ చేశారు, సంఘటన స్థలానికి చేరుకొని భీమారం ఎస్సై ఏ. రాజేందర్ రైతులతో మాట్లాడి ధర్నాను విరమింపజేశారు.

యాదవ సమాజ అభ్యున్నతే లక్ష్యం

సీఎం రేవంత్ రెడ్డి దిశానిర్దేశంతో ముందుకు సాగుతాం
తెలంగాణ రాష్ట్ర యాదవ కో-ఆపరేటివ్ కార్పొరేషన్ ద్వారా సంక్షేమం, అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ

జనోదయ : శేరిలింగంపల్లి

తెలంగాణ రాష్ట్ర యాదవ కో-ఆపరేటివ్ కార్పొరేషన్ లిమిటెడ్ ఛైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన సోమవారం నిర్వహించిన సమీక్షా సమావేశం అత్యంత ఆత్మీయ వాతావరణంలో జరిగింది. ఈ సమావేశంలో యాదవ సమాజ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, భవిష్యత్ కార్యాచరణపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నూతనంగా బాధ్యతలు స్వీకరించిన తెలంగాణ రాష్ట్ర యాదవ కో-ఆపరేటివ్ కార్పొరేషన్ లిమిటెడ్ ఛైర్మన్‌కు ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు. యాదవ సమాజ ఆర్థిక, సామాజిక, విద్యా అభివృద్ధికి ప్రభుత్వం చేపట్టాల్సిన కార్యక్రమాలపై పలు కీలక సూచనలు చేశారు. ముఖ్యంగా యువతకు ఉపాధి అవకాశాలు, పశుసంవర్ధక రంగ అభివృద్ధి, సహకార రంగ బలోపేతం, యాదవ కుటుంబాల ఆర్థిక స్థిరీకరణ వంటి అంశాలపై సీఎం దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఛైర్మన్ మాట్లాడుతూ..యాదవ సోదరుల సంక్షేమం, సమగ్ర అభివృద్ధి కోసం అంకితభావంతో పని చేస్తానని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం, సిఎం రేవంత్ రెడ్డి ఆశయాలకు అనుగుణంగా కార్పొరేషన్‌ను ప్రజలకు మరింత చేరువ చేస్తూ, యాదవ సమాజానికి ఉపయోగపడే విధంగా పలు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేయడానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. అలాగే తనపై నమ్మకం ఉంచి ఇంతటి బృహత్తర బాధ్యతను అప్పగించిన సీఎం కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న సహకారంతో యాదవ సమాజానికి మరింత సేవ చేయగలమనే విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. ఈ సమావేశం యాదవ సమాజ అభ్యున్నతికి కొత్త దిశను చూపే విధంగా జరిగిందని, భవిష్యత్తులో సమాజ అభివృద్ధికి మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు చేపట్టనున్నట్లు వెల్లడించారు.

కేంద్ర రైతు వ్యతిరేక విధానాలపై నిరసన

కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేసిన వరంగల్ జిల్లా నేతలు

జనోదయ : వరంగల్ ప్రతినిధి

కేంద్ర ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం (ఖూ×ఖూ) వరంగల్ జిల్లా సమితి ఆధ్వర్యంలో సోమవారం వరంగల్ అండర్ బ్రిడ్జి సెంటర్‌లో ఆందోళన చేపట్టి కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. జిల్లా అధ్యక్షుడు బొడ్డుపెల్లి సాయిలు, కార్యదర్శి చుక్క మొగిలి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో నేతలు మాట్లాడుతూ.. డాక్టర్ స్వామినాథన్ ప్రవేశపెట్టిన విధానాలను అమలుపరిచి రైతాంగానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని, మొక్కజొన్న, వరి ధాన్యం సకాలంలో కొనుగోలు చేసి ఆదుకోవాలని కోరారు. తూకంలో జరుగుతున్న అవకతవకలను అరికట్టి సరైన తూకం వేసి రైతులకు న్యాయం చేయాలన్నారు. కేంద్రం డీజిల్, పెట్రోల్ ధరలు పెంచడం వల్ల రైతులకు ఇబ్బంది కలుగుతోందని, వెంటనే ధరలు తగ్గించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం ఆర్గనైజర్ సెక్రెటరీ ఎంఏ పాషా, మడ్డి రాజారాం, సారంపల్లి రత్నాకర్ రెడ్డి, చుక్క శోభ, ఆరెల్లి ప్రభాకర్, నిమిషకవి ఇందిరా తదితరులు పాల్గొన్నారు.

చెన్నూర్‌లో ధాన్యం ప్రతి గింజ కొనుగోలు చేసి మద్దతు ధర చెల్లిస్తాం

మంత్రి వివేక్ వెంకటస్వామి

జనోదయ : ఆర్ సి చెన్నూర్

చెన్నూర్ నియోజకవర్గంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను మరింత వేగవంతం చేసేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందని రాష్ట్ర మంత్రి వివేక్ వెంకటస్వామి తెలిపారు. ఈసారి చెన్నూర్ నియోజకవర్గంలో వరి పంట అంచనాలకు మించి అధిక దిగుబడి వచ్చిందని మంత్రి పేర్కొన్నారు. ప్రస్తుతం కొనసాగుతున్న అకాల వర్షాల నేపథ్యంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియను మరింత వేగవంతం చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.రైతులు ప్రభుత్వ నిబంధనల ప్రకారం నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని, దీంతో కొనుగోలు ప్రక్రియ త్వరితగతిన పూర్తవుతుందని మంత్రి సూచించారు. చెన్నూర్ ప్రాంతంలో ధాన్యం నిల్వ కోసం గోదాముల సౌకర్యాలను పెంచడంతో పాటు హమాలీల సంఖ్యను కూడా పెంచుతున్నామని వెల్లడించారు.ప్రస్తుతం అందుబాటులో ఉన్న లారీలకు అదనంగా మరో 75 లారీలను కే టాయించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. జి ల్లా కలెక్టర్‌తో పాటు అధికార యంత్రాంగం ధాన్యం కొనుగో లు ప్రక్రియపై నిరంతరం పర్యవేక్షణ కొనసాగిస్తోందని చెప్పా రు.రాబోయే వారం రోజుల్లో రైతుల వద్ద ఉన్న ప్రతి గింజను కొనుగోలు చేసి ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర చెల్లిస్తా మని మంత్రి వివేక్ వెంకటస్వామి హామీ ఇచ్చారు. రైతులు ఎలాంటి ఆందోళన చెందకుండా, ఆలస్యం చేయకుండా తమవరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో విక్రయించాలని మంత్రి విజ్ఞప్తి చేశారు.

ఒళ్ళు దగ్గర పెట్టుకొని మాట్లాడు.. బిడ్డా

మేం తలుచుకుంటే రోడ్లమీద తిరగలేరు
కబ్జా కోరులను ఉపేక్షించేది లేదు
నగర అభివృద్ధి కోసం ప్రత్యేక కార్యాచరణ
ప్రభుత్వ స్థలాలను కాపాడేందుకు చర్యలు
ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి
రూ.103 లక్షలతో 30,31 డివిజన్ లలో
అభివృద్ధి పనులకు శంకుస్థాపన

జనోదయ : హనుమకొండ

ఒళ్ళు దగ్గర పెట్టుకుని మాట్లాడు.. బిడ్డా.. మేము తలుచుకుంటే మీరు రోడ్లమీద తిరగలేరు.. అని వరంగల్ పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే వినయ్ భాస్కర్ ను ఉద్దేశించి తీవ్రంగా హెచ్చరించారు.సోమవారం 30,31 దివిజన్ పరిధిలలో రూ. 103 లక్షలతో సైడ్ డ్రైనేజీ,అంతర్గత రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..నిర్ణీత గడువులోగా పనులు నాణ్యతా ప్రమాణాలతో చేపట్టేలా చూడాలని అధికారులను కోరారు.శాయంపేట డివిజన్ గ్రామీణ వాతావరణంలో నుంచి పట్టణ వాతావరణం దిశగా అభివృద్ధి చేసుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు.మా హయాంలో జరగడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు.నియోజవర్గంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి కొందరు ఓర్వలేక ప్రభుత్వంపై విమర్శలు,నాపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. గత పదేళ్లలో ప్రజలను మోసం చేసి,ఎన్నో భూములను కబ్జా చేసి ఇంకా సరిపోలేదని ఇప్పుడు తప్పుడు ప్రచారాలతో దేవుడి పేరుతో భూములను కబ్జాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు.దేవుడి పేరుతో నువ్వు చేసిన మోసం అన్ని కూడా వీడియో ఆధారాలతో ఉన్నాయని.. ఎక్కడో వేరే రాష్ట్రం నుంచి తీసుకువచ్చి పురాతన విగ్రహం అనడం ఎందుకు అని ప్రశ్నించారు.అభివృద్ధికి అడ్డుపడుతున్న మాజీ ఎమ్మెల్యే..గతంలో ఎమ్మెల్యేగా పనిచేసిన నీకు పురాతన విగ్రహాలు దొరికితే పురావస్తు శాఖ అధికారులకు ఎందుకు చెప్పలేదు అని మండిపడ్డారు.భద్రఖాళీ అమ్మవారి ఆలయ అభివృద్ధిలో భాగంగా అడ్డుపడుతున్నావ్, నీ హయాంలో శాయంపేటలో జరిగిన కబ్జాలు అన్ని ప్రజలకు తెలుసు అని అన్నారు.నేను ఈ ఒక్కసారి ఎమ్మెల్యేగా ఉన్న పర్వాలేదు..నేను ఈ ఒక్కసారి 5 ఏళ్లు ఎమ్మెల్యేగా ఉన్న పర్వాలేదు కానీ, నా హయాంలో భూ కబ్జాలకు పాల్పడితే ఎంతటి వారినైనా సరే క్షమించను అన్నారు.ప్రజల నుంచి మాట రాకుండా,మచ్చ లేని పరిపాలన అందివ్వడమే లక్ష్యంగా పని చేస్తానని స్పష్టం చేశారు.రాజకీయంగా పరిపాలన పరమైన విమర్శలు చేయాలి కానీ ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే సహించేది లేదని హెచ్చరించారు.నీలాంటి భూ కబ్జాదారుల నుంచి ప్రభుత్వం, వ్యక్తిగత భూములను కాపాడుకోవడానికి చర్యలు తీసుకుంటామని అన్నారు.కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, అధికారులు పాల్గొన్నారు.

వర్కింగ్ జర్నలిస్టులందరికీ అక్రిడేషన్ కార్డులు ఇవ్వాలి

అనర్హులను పరిగణలోకి తీసుకోవద్దు
జె ఎస్ ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రాజశేఖర్
ఫీల్డ్ మీద పనిచేయని నకిలీ
జర్నలిస్టులను తొలగించాలి
పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు వెన్నంపల్లి శ్రీనివాస్
ప్రజావాణిలో వినతిపత్రం అందజేత

జనోదయ : పెద్దపల్లి

పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని వర్కింగ్ జర్నలిస్టులకు తీవ్రమైన అన్యాయం జరుగుతుందని జర్నలిస్ట్ సంక్షేమ సంఘం (జెఎస్ఎస్) రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బందుల రాజశేఖర్ జిల్లా అధ్యక్షులు వెన్నంపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో సోమవారం ప్రజావాణిలో అదనపు కలెక్టర్ అరుణశ్రీ కి ఇచ్చిన వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా రాజశేఖర్, శ్రీనివాస్ లు మాట్లాడారు. ఎక్కడాలేని విధంగా పెద్దపల్లి జిల్లాలో అనర్హులు అక్రిడేషన్లు అందుకుంటున్నారని, జిల్లాలో ప్రభుత్వ రేషన్ షాప్ డీలర్లు,వ్యాపారస్తులు అక్రిడియేషన్స్ ను 30 వేల నుండి 40 వేల వరకు కొనుగోలు చేస్తున్నారని, నిజమైన జర్నలిస్టులకు అన్యాయం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిజమైన జర్నలిస్టులను గుర్తించేందుకు ఎంక్వయిరీ చేసి ధ్రువేకరించుకున్నాకనే అక్రిడేషన్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కొంతమందిపై పోలీసు రికార్డులలో క్రిమినల్ కేసులు, బ్లాక్ మెయిల్ కేసులు ఉన్నవారికి కూడా అక్రిడేషన్ కార్డులు ఉండటం.. నిజమైన వర్కింగ్ జర్నలిస్టు చేసుకున్న పాపం అనడంలో సందేహం లేదు అని అన్నరు.ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకు వెళ్తున్న నిజమైన వర్కింగ్ జర్నలిస్టులకు న్యాయం చేస్తూ ప్రభుత్వం తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని వారు కోరారు. కార్యక్రమంలో మాజీ జాతీయ కార్యదర్శి సబ్బితం లక్ష్మణ్, రాష్ట్ర కార్యదర్శులు వోడ్నాల లత, కన్నూరి రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి వోడ్నాల తిరుపతి, వర్కింగ్ ప్రెసిడెంట్ రఘు, ఉపాధ్యక్షులు రావుల రాజకుమార్, ప్రచార కార్యదర్శి అనిల్, జిల్లా కోశాధికారి ఉమేష్, సుమన్ టీవీ లావణ్య రెడ్డి, జెఎస్ఎస్ సభ్యులు పాల్గొన్నారు.

మతసామరస్యశీ తో పండగలు జరుపుకోవాలి

సైబరాబాద్ సీపీ డా. ఎం. రమేష్
మత పెద్దలతో పీస్ కమిటీ మీటింగ్ ఏర్పాటు
చేసిన సైబరాబాద్ సీపీ

జనోదయ : శేరిలింగంపల్లి

శాంతియుత వాతావరణంలో ప్రజలంతా పండుగలను ఆనందంగా జరుపుకోవాలని సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డాక్టర్ ఎం. రమేష్ కోరారు. రాబోయే బక్రీద్ పండుగ సందర్భంగా ఈ రోజు సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయ ఆడిటోరియంలో మత పెద్దలు, పీస్ కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు.సైబరాబాద్ సీపీ డాక్టర్ ఎం. రమేష్ మాట్లాడుతూ ప్రజలంతా పండుగలను మతసామరస్య వాతావరణంలో ప్రశాంతంగా జరుపుకోవాలని కోరారు. రాబోయే బక్రీద్ పండుగ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా మత పెద్దలు, ప్రజలు పరస్పర సహకారంతో ముందుకు రావాలని సూచించారు. శాంతిభద్రతలకు భంగం కలిగించే అసాంఘిక శక్తులపై పోలీసులు పటిష్ట నిఘా ఏర్పాటు చేస్తున్నారని, ఎవరైనా గొడవలు సృష్టించే ప్రయత్నం చేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో సైబరాబాద్ పరిధిలోని వివిధ మత పెద్దలు పాల్గొన్నారు. బక్రీద్ పండుగ సందర్భంగా ప్రజలు శాంతియుతంగా వేడుకలు జరుపుకోవాలని సూచించారు. ఏదైనా అత్యవసర పరిస్థితులు లో వెంటనే డయల్ 100 కు సమాచారం ఇవ్వాలని తెలిపారు.బక్రీద్ పండుగను ప్రశాంతంగా నిర్వహించేందుకు గత 45 రోజులుగా పోలీస్ శాఖ ప్రత్యేక ఏర్పాట్లు చేపడుతోందని సీపీ తెలిపారు. నగరంలోని పలు ప్రాంతాల్లో చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి ఇతర శాఖల అధికారులతో సమన్వయంగా పనిచేస్తున్నామని చెప్పారు. సోషల్ మీడియాలో వ్యాపించే ఫేక్ న్యూస్, పాత వీడియోలు, తప్పుడు ప్రచారాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అనుమానాస్పద సమాచారం కనిపించిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు.కుత్బుల్లాపూర్ డీసీపీ ఎన్. కోటిరెడ్డి మాట్లాడుతూ మత పెద్దలు చేసిన సూచనలు, అభిప్రాయాలను పరిగణలోకి తీసుకున్నామని తెలిపారు. భారతదేశం భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీక అని, అన్ని వర్గాల ప్రజలు పరస్పర గౌరవం, సామరస్యంతో పండుగలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని కోరారు. శాంతిభద్రతల పరిరక్షణలో ప్రజలు పోలీసులకు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. పండుగ సమయంలో పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని, పరిసరాలను శుభ్రంగా ఉంచాలని సూచించారు.శేరిలింగంపల్లి డీసీపీ సీ.హెచ్. శ్రీనివాస్ మాట్లాడుతూ అందరి సహకారంతో పండుగలను చట్టపరంగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని కోరారు. సోషల్ మీడియాలో ఫేక్ న్యూస్, అసత్య ప్రచారాలను అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు తీసుకున్నామని తెలిపారు. ఎలాంటి పరిస్థితులు వచ్చినా పోలీసు సిబ్బంది అప్రమత్తంగా విధులు నిర్వహిస్తారని, సమాజంలో అవాంఛనీయ ఘటనలు జరగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకున్నామని చెప్పారు. శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజలు పోలీసులకు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. వాలంటీర్లు, యువత స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ట్రాఫిక్ నియంత్రణ, ప్రజలకు అవగాహన కల్పించడం వంటి కార్యక్రమాల్లో సహకరించాలని కోరారు.కూకట్పల్లి డిసిపి రితిరాజ్ మాట్లాడుతూ పీస్ కమిటీ సభ్యులు అందరూ బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ నాయకులుగా సమాజంలో శాంతి స్థాపనకు కృషి చేయాలని కోరారు. ఎలాంటి అశాంతి పరిస్థితులు నెలకొనకుండా ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలని సూచించారు. పోలీసు శాఖ ఇతర ప్రభుత్వ విభాగాలతో సమన్వయంగా పనిచేస్తోందని తెలిపారు. సీఎంసీతో పాటు సంబంధిత శాఖల సహకారంతో బక్రీద్ పండుగను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని చెప్పారు.ఈ పీస్ కమిటీ సమావేశంలో కుత్బుల్లాపూర్ డీసీపీ ఎన్. కోటిరెడ్డి, శేరిలింగంపల్లి డీసీపీ సీ హెచ్. శ్రీనివాస్, కూకట్పల్లి డీసీపీ రితిరాజ్, ఎస్ బి డీసీపీ సుధీంద్ర, క్రైమ్స్ డీసీపీ ముత్యం రెడ్డి సైబరాబాద్ పరిధిలో స్టేషన్ హౌస్ ఆఫీసర్స్, పలువురు హిందూ, ముస్లిం మత పెద్దలు మరియు నాయకులు పాల్గొన్నారు.

మహానాడు పండుగను విజయవంతం చేయండి

జనోదయ : డి. హీరేహాళ్

తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి ప్రతి ఏటా మహానాడు అనే ఒక మహత్తరమైన పండుగను ఎంతో గొప్పగా నిర్వహించడం జరుగుతుందని కావున ఈ సంవత్సరం కూడా నిర్వహించేటటువంటి మహానాడు కార్యక్రమాన్ని దేశం పార్టీ కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాల్సిందిగా రాయదుర్గం మార్కెట్ యార్డ్ చైర్మన్ హనుమంత రెడ్డి, రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ నాగళ్ళి రాజు, మండల పార్టీ కన్వీనర్ మోహన్ రెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ మురడి గంగాధర అన్నారు కేంద్ర, మరియు రాష్ట్ర ప్రభుత్వాలు ఇంధన పొదుపు చర్యలలో భాగంగా వాహనాల సంఖ్యలను తగ్గించే క్రమంలో ఆయా మండలాలలోనే వర్చువల్ పద్ధతి ద్వారా ఈ మహానాడు కార్యక్రమాన్ని నిర్వహించాల్సిందిగా పార్టీ ఆదేశాలు జారీ చేయడం జరిగినదని . ఇందులో భాగంగానే ఈనెల 27, 28 తేదీలలో డి. హీరేహాళ్ మండలంలోని హిర్దేహాల్ ఆంజనేయ స్వామి కళ్యాణ మండపం నందు ఈ మహానాడు కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని అన్నారు ఈ సందర్భంగా సోమవారం నాడు మహానాడు సభ ప్రాంగణాన్ని పరిశీలించడం జరిగినది ఈ కార్యక్రమానికి సంబంధించి అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా నిర్వహించేందుకు నిర్ణయించారు కావున ఈ కార్యక్రమానికి మండల వ్యాప్తంగా ఉన్నటువంటి మాజీ సర్పంచులు ఎంపీటీసీలు,పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు, బిఎల్ఎ లు, సాధికార కమిటీ సభ్యులు అలాగే తెలుగుదేశం పార్టీకి సంబంధించిన సీనియర్ నాయకులు కార్యకర్తలు ఈ రెండు రోజులపాటు నిర్వహించే ఈ మహానాడు పండుగకు పెద్ద ఎత్తున తరలి వచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా ఈ సందర్భంగా తెలియజేశారు మహానాడు నిర్వహించే రెండు రోజులపాటు కార్యక్రమానికి వచ్చిన పార్టీ కుటుంబ సభ్యులకు అన్ని రకాలైనటువంటి విందు భోజనంతోపాటు అన్ని ఏర్పాట్లను చేసినట్లు ఈ సందర్భంగా తెలియజేశారు ఈ కార్యక్రమం నందు మాజీ జెడ్పిటిసి శ్రీ రాములు, మాజీ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ దొడగట్ట రామాంజనేయులు, మాజీ సర్పంచ్ తిప్పేస్వామి, తదితరులు పాల్గొన్నారు.

సీనియర్ అడ్వకేట్ ఖాజా మొహియుద్దీన్ హత్య దారుణం కఠిన చర్యలు తీసుకోవాలి

సోమవారం కోర్టు విధుల బహిష్కరణ వృత్తి రక్షణకు ఐక్యంగా పోరాడదాం అడ్వకేట్ గంధం శివ

జనోదయ : వరంగల్ ప్రతినిధి

మన సహచరుడు, హైకోర్టు సీనియర్ అడ్వకేట్ ఖాజా మొహియుద్దీన్ దారుణ హత్యను తీవ్రంగా ఖండిస్తున్నామని వరంగల్ అడ్వకేట్ గంధం శివ తెలిపారు. ఈ హేయమైన హత్యకు పాల్పడిన దోషులపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. న్యాయవాద వృత్తిలో ఉన్నవారికి రక్షణ కరువైందనడానికి ఈ ఘటన నిదర్శనమని ఆవేదన వ్యక్తం చేశారు. హత్యకు నిరసనగా వరంగల్, హనుమకొండ బార్ అసోసియేషన్లు ఏకగ్రీవంగా 25-5-2026 - సోమవారం కోర్టు విధులను బహిష్కరించాలని నిర్ణయించాయని తెలిపారు. న్యాయవాదులందరూ స్వచ్ఛందంగా కోర్టు విధులకు దూరంగా ఉండి సంఘీభావం తెలపాలని కోరారు. "న్యాయవాద వృత్తి అత్యంత గౌరవప్రదమైనది. న్యాయం కోసం పోరాడే మనపైనే దాడులు జరిగితే సామాన్యుల పరిస్థితి ఏంటి? మన వృత్తి రక్షణ, న్యాయవాద సోదర భావం కాపాడుకోవడం మనందరి బాధ్యత. ఈ ఘటనపై ప్రభుత్వం స్పందించి నిందితులను కఠినంగా శిక్షించాలి. లేదంటే భవిష్యత్తులో ఆందోళనలు ఉధృతం చేస్తాం" అని గంధం శివ హెచ్చరించారు. న్యాయవాదుల రక్షణ కోసం ప్రత్యేక చట్టం తీసుకురావాల్సిన అవసరం ఉందని, రాష్ట్రవ్యాప్తంగా న్యాయవాద సంఘాలు ఈ దిశగా ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని గంధం శివ పిలుపునిచ్చారు.

మాదిగ ఎంప్లాయ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ప్రతిభా పురస్కారాలు

10 వ తరగతిలో 500 పై చిలుకు మార్కులు సాధించిన విద్యార్థులకు పురస్కారాలు

జనోదయ : డి. హీరేహాళ్ మే 25

పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పురస్కారాలలో భాగంగా ఉమ్మడి అనంతపురం జిల్లాలో 2026వ సంవత్సరం నందు 10 తరగతి పరీక్షలలో 500 పైచిలుకు మార్కులు సాధించిన మాదిగ విద్యార్థులకు మాదిగ ఎంప్లాయ్ ఫెడరేషన్ (ఎం.ఇ.ఎఫ్) ఆధ్వర్యంలో ప్రతిభా పురస్కారాలను అందించడం జరుగుతుందని ఎం.ఇ.ఎఫ్ జిల్లా అధ్యక్షుడు మన్నెపాకుల రమేష్, జిల్లా జాయింట్ సెక్రెటరీ నారాయణస్వామి పత్రిక మూలకంగా తెలియజేశారు ఇందులో భాగంగా ఉమ్మడి అనంతపురం, సత్యసాయి జిల్లాలకు సంబంధించిన మాదిగ కులానికి చెందిన ఎంప్లాయిస్ అన్ ఎంప్లాయిస్ కుటుంబాలకు సంబంధించిన విద్యార్థులు ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో చదువుతూ 10వ తరగతి పరీక్షలలో 500 పైచిలుకు మార్కులు సాధించిన విద్యార్థులు ఈ పురస్కారాలకు అర్హులు అని అన్నారు ఇందులో భాగంగా ఈ పురస్కారాల కొరకు ఆన్లైన్ నందు దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని అన్నారు కావున ఈ 500 పైచిలుకు మార్కులు సాధించిన మాదిగ కుటుంబానికి సంబంధించిన విద్యార్థులు 9985338646 ఈ వాట్సాప్ నంబర్ కు ఈనెల 29 తేదీలోపు తమ యొక్క వివరాలను నమోదు చేసుకోవాల్సిందిగా తెలియజేశారు నమోదు కొరకు విద్యార్థి యొక్క మార్కుల జాబితా, ఆధార్ కార్డు మరియు ఫోన్ నెంబర్ జతచేసి పై తెలిపిన వాట్సాప్ నెంబర్ కు పంప వలసిందిగా తెలియజేశారు అనంతరం ఈ ప్రతిభ పురస్కారాలకు ఎంపిక కాబడిన విద్యార్థులకు ఈనెల అనగా మే 31వ తేదీన అనంతపురం నగరం నాల్గవ రోడ్డులో ఉన్నటు వంటి ఏ7 కన్వెన్షన్ హాల్ నందు ఈ ప్రతిభా పురస్కారాలు అందించడం జరుగుతుంది ఈ సందర్భంగా తెలియజేశారు కావున ఈ అవకాశాన్ని మాదిగ కులానికి చెందిన ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులు ప్రతి ఒక్కరు సద్వినియోగం చే సుకోవాల్సిందిగా ఈ సందర్భంగా తెలియజేశారు.

సేవా తత్పరులంతా రెడ్ క్రాస్‌లో చేరాలి

ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ యాదాద్రి భువనగిరి జిల్లా చైర్మన్ డాక్టర్ జి లక్ష్మీ నరసింహ రెడ్డి

జనోదయ : మోత్కూర్

సేవా తత్పరుడంత అంతర్జాతీయ స్వచ్ఛంద సేవా సంస్థ అయిన ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీలో సభ్యులుగా చేరాలని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ యాదాద్రి భువనగిరి జిల్లా చైర్మన్ డాక్టర్ జి లక్ష్మీనరసింహారెడ్డి అన్నారు. జూన్ నెల 15 వరకు నిర్వహిస్తున్న రెడ్ క్రాస్ సభ్యత్వ నమోదు స్పెషల్ డ్రైవ్ కార్యక్రమంలో భాగంగా సోమవారం మోత్కూరు సిఐ వెంకటేశ్వర్లకు శాశ్వత సభ్యత్వ కార్డును అందజేశారు. ఈ సందర్భంగా లక్ష్మీనరసింహారెడ్డి మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా సభ్యత్వ నమోదు కోసం స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. భువనగిరిలోని తమ కార్యాలయ ఆవరణలో ప్రత్యేకంగా డాటా సెంటర్ ను ఏర్పాటు చేసి సభ్యత్వాలను స్వీకరిస్తున్నామని పేర్కొన్నారు. సమాజ సేవ చేయాలనుకుంటున్న వారంతా రెడ్ క్రాస్ లో చేరి స్వచ్ఛత కార్యక్రమాలలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. పేదలకు, ప్రకృతి వైపరీత్యాల సందర్భంగా ఆపదలో ఉన్న వారికి సేవ చేసే అవకాశం రెడ్ క్రాస్ కల్పిస్తుందని పేర్కొన్నారు. రక్తదానాన్ని ప్రోత్సహించడంలో, ఆపదలో ఉన్న వారికి రక్తాన్ని అందించడంలో రెడ్ క్రాస్ సంస్థ ముందుందని వివరించారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ జిల్లా డైరెక్టర్ కె ప్రభాకర్ రెడ్డి, పి శ్రీనివాస్ రెడ్డి, ఎస్ ఎన్ చారి, యూత్ వింగ్ జిల్లా అధ్యక్షుడు బిసు మచ్చగిరి. మాజీ సర్పంచ్ చేతరాషి అంజయ్య, ఏఎస్ఐ వెంకన్న, హెడ్ కానిస్టేబుల్ నరసింహ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వంలో నెరవేరిన ఇంటి కల

జనోదయ : కోడిమ్యాల

కొడిమ్యాల మండల కేంద్రంలో ఏడెల్లి రాజయ్య కాంతవ్వ ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఇందిరమ ఇళ్లలో భాగంగా నిర్మించుకున్నారు అట్టి ఇంటి గృహప్రవేశం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం గారి చేతుల మీదుగా ప్రారభించారు ఈ సందర్భంగా అయనమాట్లాడుతూ కాంగ్రెస్ హయంలో గుడిసెలు లేని గ్రామాలుగా తెలంగాణ రాష్ట్రాన్ని తిర్చిదిద్దడం ప్రధాన లక్ష్యంగా పనిచేస్తున్నామని రాబోవు రోజుల్లో మరిన్ని ఇండ్లు ఇళ్ళు లేని నిరుపేదలకు అందిస్తామని తెలిపారు లబ్ధిదారులకు నూతన వస్త్రాలను అందించారు ఈ కార్యక్రమంలో కొడిమ్యాల సర్పంచ్ గడ్డం జీవన్ రెడ్డి, ఉపసర్పంచ్ గుర్రం నర్సయ్య, వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షలు కొండూరి రాజేష్, ప్యాక్స్ చైర్మన్ మెన్నేని రాజనర్సింగ రావు,గోగురి మహిపాల్ రెడ్డి, మల్లిఖార్జున్ రెడ్డి పలు గ్రామాల సర్పంచులు కడారి మల్లేశం,నేరెళ్ల మహేష్,గంగవ్వ, నాయకులు పర్లపల్లి ప్రసాద్,మ్యాకల మల్లేశం,వినోద్ రెడ్డి, లింగాల అజయ్,కొత్తూరీ సతీష్,రంజిత్, సాయి, తదితరులు పాల్గొన్నారు.